మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ /వనపర్తి / జోగులాంబ గద్వాల /నారాయణపేట

# రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే...

**-నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 09 ప్రభాతవార్త:** త్వరలో జరిగే ఎన్నికల్లో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మాజీ మంత్రి వర్యులు నాగం జనార్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ ఎక్స్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఏఐసీసీ కార్యదర్శి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి, పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లురవి, డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణలు హాజరై నాగం జనార్ధన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగం జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీఆర్ఎస్‌కు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏదీ కూడా అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. రాహుల్‌గాంధీ చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రకు మంచి ఆధరణ లభించిందని పేర్కొన్నారు. ఇదే ఉత్సాహంతో మరింత ముందుకు కదిలి వచ్చి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి సోనియమ్మకు బహుమతిగా అందిద్దామని ఆయన పిలుపునిచ్చారు. జనగర్జన సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించిన చేయూత రూ.4వేల డిక్లరేషన్‌ను వృద్దులు, వితంతవులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, బీడీ కార్మికులు, గీత కార్మికులు, దయాలసిస్ పేషంట్లకు అందజేస్తామని హామీ ఇచ్చారన్నారు. అందరం కలిసికట్టుగా సమిష్టిగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ప్రతి హామీని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి చేరే విధంగా పనిచేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాగం శశిధర్‌రెడ్డి, నాయకులు అర్థం రవి, బాలగౌడ్, మల్లయ్యగౌడ్, పాండు, కోటయ్య, లక్ష్మయ్య, వెంకట్రామ్‌రెడ్డి, మిద్దె రాములు, మోతిలాల్‌నాయక్, సంతోష్‌రావు, ఎండీ.నిజాముద్దీన్, తీగల సునీంద్ర, సుల్తాన్, నారాయణగౌడ్, బాలగౌడ్ తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

# గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 4వ రోజు కొనసాగింపు..

**గద్వాల ప్రతినిధి, జూలై 09 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాలలోని గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నా ఆదివారంతో నాలుగో రోజుకు చేరుకుంది. గద్వాల ఎంపిడిఓ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్స్ జెఏసీ నిరవధిక సమ్మెకు కార్మికులు మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా అధ్యక్షులు బీచుపల్లి ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ ఈనెల 6వతేదీ నుండి ప్రారంభమైన నిరవధిక సమ్మెను సమస్యలు పరిష్కారం అయ్యే వరకు కొనసాగిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పీఆర్సీ 30 శాతం పెంచాలని పీఆర్సీ మినిమం వేస్ ప్రకారం 19 వేలు జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. జిఓ నంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600లు, పంపు, ఎలక్ట్రిషియన్, ఆపరేటర్లు, డ్రైవర్లు, కారోబార్ బిల్ కలెక్టర్లకు 19500లు, కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని డిమాండ్ చేశారు. జిఓ నంబర్ 51ను సవరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పాత కేటగిరిలన్ని యధావిధిగా కొనసాగించాలని కోరారు. విధి నిర్వహణలో మరణించిన పంచాయతీ కార్మికునికి రూ. 10 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వ ఇవ్వాలని, పోస్టాఫీస్ భీమా పథకం ద్వారా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మరణించిన కార్మిక కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. జులై ఆరవ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా జరిగే సమ్మెలో జిల్లాలోని గ్రామ పంచాయతీ కార్మికులు ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బీచుపల్లి, ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్, మండల అధ్యక్షులు రాఘవేంద్ర, జిల్లా కోశాధికారి గోవిందు, సభ్యులు రవి, చిన్నయ్య, నందన్న, శంకర్, కురుమన్న, సత్యన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గ్రామ పంచాయతీ కార్మికులు

# విలువలు లేని చోట రాజకీయాలు చేయలేను...

**-బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి రాజీనామా ప్రకటన..**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 09 ప్రభాతవార్త:** సుదీర్ఘ కాలం పాటు తన రాజకీయ జీవితంలో విలువలతో కూడిన రాజకీయాలు చేసూ ్త ప్రజలకు సేవ చేశానని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి తెలిపారు. విలువలు లేని చోట రాజకీయాలు చేయడానికి మనస్సు ఒప్పడం లేదని ఆయన తెలిపారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి వర్యులు డాక్టర్ నాగం జనార్ధన్‌రెడ్డి సమక్షంలో ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి హజరై అందరిని ఆశ్చర్యానికి గురి చేశారు. గత కొంత కాలంగా దామోదర్‌రెడ్డి పార్టీని వీడుతారనే గుసగుసలు వినిపిస్తున్న నేపథ్యంలో ఆది వారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సంలో కనిపించడంతో అది కాస్త నిజమేన నిరూపితమవుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సారథ్యంలో తన కుమారుడు రాజేష్‌రెడ్డి, మరియు తన అనుచరవర్గంతో ప్రియాంకగాంధీ సభలో కాంగ్రెస్ పార్టీలో చేరుతానని ఆయన స్పష్టం చేశారు. చిన్నపాటి మనస్పార్థాల కారణంగా గతంలో కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరి స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డిని గెలిపించగా తన ఎమ్మెల్సీ పదవి అంశంలోనే తనకు పదవి దక్కకుండా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి రాజకీయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో కనీసం సమస్యలను కూడా చెప్పుకునే స్వేచ్ఛ లేకపోవడం నిరంకుశ పాలనకు అద్దం పట్టిందని ఆయన మండిపడ్డారు. విలువలు లేని బీఆర్ఎస్ పార్టీలో ఉండలేకపోతున్నానని, పార్టీకి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. ఈ నెల 20వ తేదీన కొల్లాపూర్‌లో జూపల్లి కృష్ణారావు సారథ్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు హజరయ్యే కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం వచ్చే ఎన్నికల్లో మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డితో కలిసి ఏకాభిప్రాయంతోనే ముందుకు సాగుతానని, హైకమాండ్ నిర్ణయం మేరకు నడుచుకుంటానని తెలిపారు. పార్టీ అధికారంలోకి రావడంతో పాటు నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేందుకు తన శాయశక్తుల పనిచేస్తానన్నారు.



# ఘోర రోడ్డు ప్రమాదం..

# ఇద్దరు మున్సిపాలిటీ కార్మికుల మృతి

**మిడ్జిల్, జూలై 09 ప్రభాతవార్త :** గుర్తు తెలియని వాహనం, బైక్ ఢీకొట్టడంతో ఇద్దరు మున్సిపాలిటీ కార్మికులు మృతి చెందిన సంఘ టన ఆదివారం మిడ్జిల్ మండల పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జడ్చర్ల పట్టణంలో ఇంద్రనగర్‌కు చెందిన నాగార్జున (25) వెంకటేశ్వర కాలనీకి చెందిన చెన్నయ్య (37)లో జడ్చర్ల మున్సిపల్‌లో కాంటాక్ట్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. మిడ్జిల్ మండల పరిధిలోని ఓ గ్రామంలో చెన్నైకి సంబంధించిన బంధువుల వద్దకు తన తోటి కార్మి కుడైన నాగార్జునని తీసుకుని స్కూటీపై తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో మున్ననూరు శివారు గల టర్నింగ్ వద్ద గుర్తు తెలియని వాహనము వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నాగార్జున అక్కడికక్కడే మృతి చెందాడు. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న చెన్నయ్యను 108 వాహనంలో జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా చెన్నయ్య మార్గమధ్యలో మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్‌లాల్‌నాయక్ తెలిపారు.



మృతి చెందిన మున్సిపాలిటీ కార్మికుడు చెన్నయ్య

## విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి

**శుభాకాంక్షలు తెలిపిన ప్రేమలత, బిఆర్ఎస్ పార్టీ అలంపూర్ నాయకులు**

**గద్వాల ప్రతినిధి, జూలై 09 ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో విదేశీ పర్యటన ముగించుకుని తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బిఆర్ఎస్‌వి జోగులాంబ గద్వాల జిల్లా కో ఆర్డినేటర్ ప్రేమలత కురువపల్లయ్య ఉన్నారు.



# ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించండి..

**మహబూబ్‌నగర్ అభివృద్ధికి సహకరించండి**

**రహమానియా బ్రిడ్జి ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 09 ప్రభాతవార్త :** గతంలో ఇరుకైన రహదారులతో, గుంతలతో, వర్షపు నీటితో పట్టణ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనడమే కాకుండా ట్రాఫిక్‌తో అనునిత్యం సమస్యలు ఎదుర్కొన్నారని, అలాంటిది తాము అధికారంలోకి వచ్చిన తర్వాత విశాలమైన రహదారులు, జంక్షన్ల అభివృద్ధితో పట్టణానికి ఒక రూపును తీసుకువచ్చినట్లు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా. వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన పట్టణంలోని అబ్దుల్‌ఖాదర్ దర్గా వద్ద ఉన్న రహమానియా బ్రిడ్జిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అప్పనపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మించడానికి 12 సంవత్సరాలు పట్టిందని, రైల్వే గేట్ పడినప్పుడు అంబులెన్స్‌లు ఆగి ప్రాణాల మీదికి వచ్చిన పరిస్థితి ఉండేదని, అలాంటిది ఇప్పుడు భూత్పూర్ నుండి మహబూబ్‌నగర్, జడ్చర్ల నుండి మహబూబ్‌నగర్ పట్టణానికి వచ్చేందుకు విశాలమైన రహదారులు నిర్మించామని, పట్టణంలోని రహదారులన్నింటిని విస్తరించడమే కాకుండా, జంక్షన్లు సైతం అభివృద్ధి చేశామని, అస్తవ్యస్త రహదారులతో అవస్థలు పడకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇంకా పట్టణంలో రహదారులపై కొన్ని ఆక్రమణలు ఉన్నాయని వాటిని తీసే విషయంలో అందరు సహకరిస్తే ఇంకా విస్తారమైన రోడ్లను తీర్చిదిద్దుతామని తెలిపారు. రహమానియా బ్రిడ్జి పక్కన ఉన్న పెద్ద మురికి కాలువలో డ్రైవ్ వాటర్ వెళ్లేందుకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం ఏర్పాటు చేసి మంచినీళ్లు ప్రవహించే విధంగా చర్యలు తీసుకుంటామని, ఒక ఫౌంటెన్ ఏర్పాటు చేస్తామని, వేపూరిగేరి చుట్టు పక్కల ఉన్న వాళ్లందరూ ఇక్కడ ప్రశాంతంగా ఉండే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. రోడ్లపై ఉన్న ఆక్రమణలను తొలగించి అభివృద్ధికి సహకరించాలని ఆయన పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. భవిష్యత్తులో పట్టణానికి పెద్ద పెద్ద ఫ్యాక్టరీలతో పాటు, ఇంకా ఎంతో అభివృద్ధి రానుందని, వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని రోడ్లను విస్తరించామని, ఇక్కడ యువతకు ఇక్కడే ఉద్యోగాలు కల్పించేందుకు ఐటిపార్కు ఏర్పాటుతో చర్యలు తీసుకోవడమే కాకుండా, పిల్లలు చదువుకునేందుకు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బిసి గురుకులాలను తీసుకువచ్చామని, పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, వైస్ ఛైర్మన్ గణేష్, కౌన్సిలర్లు రామ్ లక్ష్మణ్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, డీఎస్పీ మహేష్, జాతీయ రహదారుల సంస్థ అసిస్టెంట్ ఇంజనీర్, ఆర్అండ్‌బి ఈ సంధ్య, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



బ్రిడ్జిని ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



రోడ్డును పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# విధ్వంసకర పరిశ్రమలు వద్దు..!

**9రోజులుగా కొనసాగుతున్న దీక్షలు**

**నారాయణపేట ప్రతినిధి, జూలై 09 ప్రభాతవార్త :** చిత్తనూరు ఇథనాల్ కంపెనీ ఎదురుగా ఎక్లాస్‌పూర్ గేటు దగ్గర ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని ప్రారంభమైన నిరవధిక రిలే ధర్నాలు ఆది వారంతో 9వ రోజుకు చేరుకున్నాయి. ఆదివారం ధర్నాకు కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా నాయకులు బండారి నర్సప్ప ప్రారంభించారు ఈ ధర్నాలో కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి జిల్లా నాయకులు మహదేవ్, చిత్తనూరు నుండి రవిందం రెడ్డి, ఎక్లాస్‌పూర్ నుండి బండారి మల్లేష్, బండారి తిరుపతయ్య, బండారి వెంకటయ్య, బండారి నరేందర్, యు. మధు, బి. కురుమూర్తి, కొండమ్మ, సత్యమ్మ, సుజాత, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు. బండారి నర్సప్ప మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో విధ్వంసకారక కాలుష్యకారక పరిశ్రమలను పెడుతున్నారని ఈ పరిశ్రమలకు పెద్ద ఎత్తున భూసేకరణ చేసి రైతు చేతిలో భూములు లేకుండా చేస్తూ భవిష్యత్తులో ఆహార కొరతను సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని ఆ ప్రయత్నాలను మనం తిప్పి కొట్టాలని అన్నారు. ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ప్రజలకు అన్ని సదుపాయాలు, అవకాశాలు కలుగుతాయని, ప్రైవేట్ పెట్టుబడిదారులు పరిశ్రమలు ఏర్పాటు చేస్తే కేవలం లాభాలు మాత్రమే దండుకుని ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నారని అందుకే ప్రైవేట్ రంగంలో ఏర్పాటవుతున్న ఈ ఇథనాల్ పరిశ్రమను మనం తప్పకుండా అడ్డుకోవాలని దానికోసం ఎంత పోరాటానికైనా సిద్ధపడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఇథనాల్ ఉత్పత్తి అనేది పెనుముప్పుగా తయారు కాబోతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కల్లబొల్లి తప్పుడు మాటలను మనం నమ్మరాదని చిత్తనూరు ఇథనాల్ పరిశ్రమను రద్దు చేసే వరకు మన పోరాటం ఆపరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




మాట్లాడుతున్న బండారి నర్సప్ప

# నెరవేర్చినవెన్ని... నెరవేర్చాల్సినవెన్ని?

**- వనపర్తి నియోజకవర్గంలో పెండింగ్ పనులపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి దృష్టి**

**- మండలాలు, గ్రామాల వారీగా నివేదికలు**

**- అధికారులు , ప్రజాప్రతినిధులతో వివరాల సేకరణ**

**- రెండు నెలల్లో పూర్తి చేసేలా కార్యాచరణ**



అభివృద్ధి కార్యక్రమంలో పర్యటిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి (ఫైల్ )



సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి(ఫైల్ )

**వనపర్తి, జూలై9, ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల ద్వారా పెండింగ్ పనులపై నివేదికలను తెప్పించుకుంటున్నారు. ఇప్పటి వరకు ఇచ్చిన హామీల్లో నెరవేర్చినవెన్ని... పెండింగ్‌లో ఉన్న పనులేంటి.. చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలేంటి అన్న వివరాలు సేకరిస్తున్నారు. ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను రెండు నెలల్లో పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే ఈ పనులన్నీ పూర్తి చేసేలా ప్లాన్ చేసుకుంటున్నారు.

**పెండింగ్ పనులపై మంత్రి నిరంజన్‌రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టారు.**

వనపర్తి నియోజకవర్గంలో తొమ్మిదేళ్లలో చేసిన అభివృద్ధితో పాటుపెండింగ్ పనుల వివరాలకు సంబంధించిన నివేదికలను తెప్పించుకుంటున్నారు. మంత్రి నియోజకవర్గ పర్యటనల సమయంలో ఆయా మండలాలకు, గ్రామాలకు , ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల వివరాలో పాటు నెరవేర్చినవి.. నెరవేర్చని వాటి వివరాలను సైతం సేకరిస్తున్నారు. పూర్తికాక పోవడానికి గల కారణాలను సైతం ఆరా తీస్తున్నారు. పెండింగ్ పనులకు ఎంత ఖర్చు అవుతుందని ఎస్టిమేషన్ సైతం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు గ్రామాలకు వెళ్లినప్పుడు నిరసనలు వ్యక్తమవుతుండడంతోనే పెండింగ్ పనులపై దృష్టి సారించినట్లు సమాచారం.

**రెండు నెలల్లో పూర్తికి చర్యలు..**

అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే పెండింగ్ పనులు పూర్తి చేసేలా మంత్రి నిరంజన్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారు. ప్రాధాన్యత క్రమంలో పనుల పూర్తికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ మేరకు సంబంధిత శాఖలకు సైతం పనులపై సూచనలిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వస్తే కొత్తగా పనులు ప్రారంభించడం సాధ్యం కాదని, సమయం తక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రణాళికబద్ధంగా ముందుకుసాగాలని అధికారులను ఆదేశిస్తున్నారు.

**ఎన్నికల్లో అస్త్రంగా చేసుకోవాలని..**

ఇచ్చిన హామీలను నెరవేర్చామని, ఇవ్వని వాటిని సైతం అమలు చేశామని చెబుతూ ఎన్నికల సమయంలో ప్రజల్లోకి వెళ్లేలా బీఆర్ఎస్ ప్లాన్ చేస్తున్నది. అభివృద్ధి, సంక్షేమాన్ని ఎన్నికల అస్త్రంగా చేసుకోవాలని భావిస్తున్నది. ప్రచారానికి వెళ్లినప్పుడు చేపట్టిన పనులు, చేసిన ఖర్చు ప్రజలకు వివరించనున్నారు. గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి, తెలంగాణ ఏర్పడిన తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని సైతం అంశాల వారీగా వివరించి ప్రజలను ఆకట్టుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. గ్రామస్థాయిలో జరిగిన అభివృద్ధిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో వివరించేందుకు బీఆర్ఎస్ సిద్ధమవుతున్నది. ధరణిపై వస్తున్న ఆరోపణలను తిప్పి కొట్టడంతోపాటు కాళేశ్వరం, సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు, చేపట్టిన ప్రాజెక్టులు, చేపట్టిన అభివృద్ధి , సంక్షేమాన్ని వివరించేందుకు చర్యలు చేపడుతున్నారు. ప్రజలను ఆకట్టుకునేలా ప్లాన్ చేసేందుకు మంత్రి నిరంజన్‌రెడ్డి సన్నద్ధమవుతున్నారు.

# రెండో విడత గొర్రెల పంపిణీ చేసిన ఎమ్మెల్యే..

**మల్దకల్, జూలై 09 ప్రభాతవార్త :** నియోజకవర్గం లోని మల్దకల్ మండల పరిధిలోని మల్లెందొడ్డి గ్రామంలో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా 6 యూనిట్లను రెండో విడత గొర్రెలను లబ్దిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. లబ్దిదారులు, సర్పంచ్‌లు శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అందించడం జరుగుతుంది. అదేవిధంగా అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యతనిస్తూ అన్నికులాలను గౌరవిస్తూ పూర్వ వైభవం వచ్చే విధంగా కుల వృత్తులను ప్రోత్సహిస్తున్న ఏకైక నాయకుడు కెసిఆర్ అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో ప్రపంచంలో ఎక్కడ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుంది. గ్రామంలోని ప్రతి ఒక్క విద్యార్థి చదువుకోవాలని వారికోసం ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సమానంగా విద్యాభ్యాసం జరుగుతుందన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం 1లక్ష 20 వేలు ఖర్చు చేసి ప్రతి విద్యార్థి చదువుకోవడానికి అండగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి రాజారెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, వైస్ ఎంపిపి వీరన్న, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ విష్ణు, ఎంపిటిసి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి, కోఆప్షన్ మెంబర్ హైదర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చక్రధర్‌రెడ్డి, అజయ్, తూంకృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఆంజనేయులు, భాస్కర్, రాధాకృష్ణారెడ్డి, గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



లబ్దిదారులకు గొర్రెలను అందజేస్తున్న దృశ్యం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

# కోయిల్‌సాగర్‌లో పెరుగుతున్న నీటిమట్టం..

**దేవరకద్ర, జూలై 09 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో రోజురోజుకు నీటిమట్టం పెరుగుతుంది. తీలేర్ పంప్‌హౌజ్ నుండి 1 మోటర్ ద్వారా ఆదివారం కృష్ణ జలాలను కోయిల్‌సాగర్‌కు తరలించారు. దీంతో కోయిల్‌సాగర్ వైపు కృష్ణమ్మ పరుగులు పెడుతుంది. ఆదివారం సాయంత్రం నాటికి ప్రాజెక్టులో నీటిమట్టం 9.9 ఫీట్లకు చేరింది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ఇంకా 23.6 ఫీట్ల మేర నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు షెట్టర్లను తెరుస్తారు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వస్తుంది. ప్రాజెక్టును చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడ క్రమేపి పెరుతుంది.



తీలేరు పంప్‌హౌజ్ వద్ద ఒక మోటారుతో వస్తున్న కృష్ణజలాలు

# ప్రజల కోసమే ప్రజాహిత పాదయాత్ర..

**- సర్వమత ప్రార్ధనలు చేసి ప్రారంభించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి..**

**- అనిరుధ్‌ను ఆశీర్వదించండి : మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతరావు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 9, ప్రభాతవార్త :** టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి చేపట్టిన ప్రజాహిత పాదయాత్ర ఆదివారం రాజాపూర్ మండలం ఫతేపూర్ మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. అంతకముందు రంగారెడ్డిగూడలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దర్శించుకొని, తర్వాత గంగాపూర్ చెన్నకేశవస్వామి టెంపుల్‌లో, ఎంబీ చర్చిలో ప్రార్ధనలు అనంతరం హౌసింగ్ బోర్డులోని రామాలయంలో , హౌసింగ్ బోర్డు దర్గాలో ప్రత్యేక ప్రార్ధనల అనంతరం నవాబుపేట మైసమ్మ ఆలయానికి బయలుదేరారు. అక్కడ పూజల తర్వాత అశేష జనం మధ్య పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాదయాత్ర మధ్యలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు అనిరుధ్‌రెడ్డి యాత్రకు మద్దతు తెలుపుతూ స్వాగతం పలికారు. అనిరుధ్‌రెడ్డి యాత్రకు జనాలు ఘన స్వాగతం పలకాలని, అతనికి అందరి ఆశీర్వాదం కావాలని కోరారు. కాకర్లపహాడ్ గేట్ మీదుగా, కాకర్లపహాడ్ గేట్, సిద్దోటం, కారుకొండ మీదుగా - మిగతా3లో..



పాదయాత్రలో పాల్గొన్న జనం

## మృతుడి కుటుంబాకి పరామర్శ...

**కల్వకుర్తి, జూలై 09 ప్రభాతవార్త:**కల్వకుర్తి మండలంలోని కుర్మిద్ద తండాలో అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన దశరథం కుటుంబాన్ని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా కాంగ్రెస్ కార్యకర్త తారాసింగ్ భార్య గాయపడి కాలు విరగడంతో ఆమెను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కుటుంబాలకు అండగా ఉంటుం దన్నారు. కార్యకర్తలు మనోధైర్యంగా ఉండాలని, రాబోవుఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయం కోసం సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు రాహుల్, ఖదీర్, జగన్, తారాసింగ్, వాల్యానాయక్, మన్సూర్, షాకేర్, వంశీ, సుదర్శన్, మురళి, తాండ వాసులు తదితరులు ఉన్నారు.



## నేడు నెహ్రూ యువ కేంద్రంలో యువ ఉత్సవ్

**గద్వాల ప్రతినిధి, జూలై 09 ప్రభాతవార్త :** యువ ఉత్సవ కార్యక్రమం నేడు ఉదయం 10.30 గం.లకు స్థానిక గద్వాల పట్టణంలోని ఎంఎఎల్‌డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్ ప్రాంగణంలో భారత ప్రభుత్వం యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నెహ్రూయువ కేంద్రం మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో యువజన ఉత్సవాలు జరగనున్నాయి. 15 సంవత్సరాల నుండి29 సంవత్సరాల వయసు వరకు గల యువతీ యువకులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా డ్రాయింగ్, ఫోటోగ్రఫీ, డాన్స్, వ్యాకరణ, పెయింటింగ్, సింగింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు (గ్రూప్, సోలో) పోటీలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అడిషనల్ కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య, మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, స్థానిక నాయకులు, జిల్లా స్థాయి అధికారులు, దాదాపు 500ల మంది యువత పాల్గొంటారని జిల్లా యువజన అధికారి కోటానాయక్ తెలిపారు.

## పక్షపాత బాధితుడికి వీల్‌చైర్ అందజేత...

**వెల్దండ, జూలై 09, ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల ఈదమ్మబండ తాండకు చెందిన నేనావత్ లోక్యానాయక్ ఇటీవల పక్షపాతానికి గురై నడవలేని స్థితికి చేరుకున్నాడు. లోక్యానాయక్‌కు ఆదివారం సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్, జీయాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్యయాదవ్‌లు బాధితుడిని పరామర్శించి వీల్‌చైర్‌ను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెరుగైన వైద్య కోసం వైద్యుల సలహాలు, సూచనలు పాటించి త్వరగా కోలుకోవా లన్నారు. కార్యక్రమంలో నాయకులు గండయ్య, నారాయణనాయక్, రాజుయాదవ్, శ్రీనివాస్, కోటి, నిజాం, మల్లేష్, శంకర్, దుద్య పాండు తదితరులు ఉన్నారు.



## ఘనంగా ఏబీవీపీ అవిర్భావ దినోత్సవ వేడుకలు

**వెల్దండ, జూలై 09, ప్రభాతవార్త:**వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఏబీవీపీ 76వ అవిర్భావ దినోత్సవ వేడుకలను వెల్దండ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి ఉమేష్ ఏబీవీపీ జెండాను ఆవిష్కరించి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పై నిరంతరంగా ఏబీవీపీ పోరాటం చేస్తూ ఎన్నో సమస్యలను పరిష్కరిం చిందన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సూదకుమార్, చరణ్, శ్రీకాంత్, అనిల్, సిద్దార్, మహేష్, దీక్షిత్, సంజయ్, సాయి, గణేష్, నిశాంత్, మణికంఠ, అభిరామ్ తదితరులు ఉన్నారు.



## బాలిక ఆరోగ్యానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 09 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ పట్టణంలోని 14వ వార్డుకు చెందిన ఎండీ.ఖాసీంకాన్ కుమార్తె తస్లీం ఫిర్దోస్ ఖతోన్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరారు. డాక్టర్లు బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించి బ్రెయిన్ ట్యూమర్ ఉందని, ఆపరేషన్ చేయాలని సూచించడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న క్రమంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే రూ.5లక్షల ఎల్‌ఓసీ చెక్కును ఆదివా రం బాధిత కుటుంబ సభ్యులకు అందించి అండగా నిలిచారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.



## అర్హులైన ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలి: సీపిఎం

**ఉండవెల్లి, జూలై 09 ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని వారిని గుర్తించి తక్షణమే వారికి స్థలాలు మంజూరు చేసి ఇండ్లనిర్మాణం చేపట్టాలని కో రుతూ సిపిఐ ఎం పార్టీ ఉండవెల్లి మండల కమిటి ఆధ్వర్యంలో ఉండవల్లిలో ఇంటింటి సర్వే నిర్వహించి వారికష్టాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, గత తొమ్మిది సంవత్సరాల నుండి అర్హులైన వారికి ఇండ్లు, ఇండ్లస్థలాలు ఇవ్వకపోవడంతో గ్రామంలోని అనేక కుటుంబాలు దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నాయని సిపిఎం పార్టీ సర్వేలో భయంకరమైన నిజాలు బయ టపడటం గ్రామంలోని కొన్ని కుటుంబాలు అంజనమ్మ, లోకమ్మ లాంటి కుటుంబాలు ఎన్నో నరకయాతన అనుభవిస్తూ కాపురాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, నాలుగు గజాల గుడిసె వేసుకుని పిల్లలతో జీవనాన్ని కొనసాగిస్తున్న కుటుంబాలు వేళల్లో ఉన్నాయని, ఇలాంటి వారికోసం పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం అయిందని సర్వేలో వచ్చిన నిజాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు ఈనెల 10 జులైన ఉండవెల్లి మండల తహసిల్దార్‌కు లబ్దిదారులతో కలిసి ధర్నా నిర్వహించి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని అన్ని గ్రామాల పేదలు, ఇళ్ల స్థలాలు, ఇండ్లు లేని వారందరు తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమానికి హాజరు కావాలని సిపిఐఎం పార్టీ మండల కార్యదర్శి సింగరాజు, మద్దలేటి, మండల కమిటి సభ్యులు మాసపోవు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు జికె ఈదన్న ప్రజలను కోరారు. కార్యక్రమంలో గడ్డం వెంకట్రాముడు, నరసింహ, వెంకటేశ్వర్లు, శేఖర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.



## పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**ఉప్పునుంతల, జూలై 09 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం ఆదివారం నాగ ర్‌కర్నూల్ లో జరిగిన ప్రారంభోత్సవ కా ర్యక్రమానికి ఉప్పునుంతల మండల పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వా రిలో మండల పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డితో పాటు పార్టీ సీనియర్ నాయకులు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిప్పర్తి జగన్మోహన్‌రెడ్డి, బిసి సెల్ మండల అధ్యక్షుడు మడ్డి తిరుపతయ్యగౌడ్, ఐఎన్‌టియుసి మండల అధ్యక్షుడు మేకల రాంచంద్రయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్, ఇంఛార్జి శేఖర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు గుండమోని శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి ప్రహ్లాద్, కార్యదర్శి యాట జనార్ధన్, భాస్కర్, మండల సోషల్ మీడియా ఇంఛార్జి శ్రీహరి, సీమర్ల మల్లారెడ్డి పాల్గొన్నారు.



## మంత్రి ఆదేశాలతో రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మన్

**వనపర్తి, జూలై9, ప్రభాతవార్త:**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ వనపర్తి పట్టణంలో కొనసాగుతున్న రోడ్ల విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వనపర్తి జిల్లా కేంద్రం ఏర్పాటు అయిన తరువాత పెరిగిన విపరీతమైన ట్రాఫిక్‌ను గమనించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి వనపర్తి ప్రజల చిరకాల కోరిక 30 సం.ల ఈ ప్రాంత ప్రజల అభీష్టం మేరకు రోడ్డు విస్తరణ పనులు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి పేద ప్రజలను ఒప్పించి రోడ్డు విస్తరణకు పూనుకున్నారు. నష్టపోయిన వారికి డబుల్‌బెడ్ రూమ్‌లు కేటాయించి సాయంచేసి దాదాపు 90శాతం రోడ్డువిస్తరణ పనులు పూర్తి కావచ్చిందని, ఈసందర్భంగా విస్తరణ అయినరోడ్లను సెంట్రల్ లైటింగ్‌తో పాటు డివైడర్‌ను ఏర్పాటు చేసి డివైడర్ మధ్యలో అందమైన చెట్లను గ్రీనరీని ఏర్పాటు చేసి పట్టణ రోడ్ల సుందరీకరణకు శ్రీకారం చుట్టారని ఇందులో భాగంగా మంత్రి నిరంజన్‌రెడ్డి అమెరికాలో ఉన్న స్థానిక నాయకులకు ఫోన్ చేసి చెప్పడంతో పనులను వేగవంతం చేయాలని ఆదేశించడంతో వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ పట్టణ నడిబొడ్డు రాజీవ్‌చౌరస్తా నుండి అంబేద్కర్‌చౌరస్తా వరకు జరుగుతున్న సుందరీకరణ పనులను పరిశీలించి పుట్ట మట్టిని, ఎర్రమట్టిని చెట్ల పెంపుదలకు ఉపయోగించాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఎన్నో ఇబ్బందులను ఎంతోమంది రాజకీయ కుట్రలను అధిగమించి వనపర్తి ప్రజలయొక్క చిరకాల వాంఛ అయిన రోడ్ల విస్తరణ చేపట్టడం మంత్రి నిరంజన్‌రెడ్డికే సాధ్యమైందని ఇదే కాకుండా పట్టణంలో ఇంటర్నల్ రోడ్లను, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుదల చేయడం కోసం కొన్ని కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేయించిన ఘనత మంత్రి నిరంజన్‌రెడ్డికి దక్కిందని కొనియాడారు. వనపర్తి జిల్లా ప్రజల తరపున మంత్రి నిరంజన్‌రెడ్డి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, సీఎం కేసీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.





రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

## కార్యకర్తల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండ..

- కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల చెక్కు పంపిణీ
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.4వేలు పెన్షన్
- రైతులకు రూ.2లక్షల రుణమాఫీ
- మహిళలకు రూ.500 లకే గ్యాస్ సిలిండర్
- పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్, నారాయణపేట డీసీసీ అధ్యక్షుడు వాకిటి శ్రీహరి

**అమరచింత, జూలై9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, మహిళలకు రూ.500 లకే వంట గ్యాస్ సిలిండర్, పేదలకు ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు ఇస్తుందని పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్, నారాయణపేట డీసీసీ అధ్యక్షుడు వాకిటి శ్రీహరి లు అన్నారు. ఆదివారం అమరచింత మండల పరిధిలోని కొంకనివానిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మహేష్ విద్యుత్ ప్రమాదంలో మృతి చెందాడు. మహేష్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం పొందాడు. పార్టీ పరంగా ఆయన భార్య సంధ్యకు రూ. 2 లక్షల చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడరు. రాష్ట్ర ప్రభుత్వం దళారులకు దళితబంధు, 3 ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పినా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు రుణమాఫీ చేయకుండా రైతుబంధు పథకం పేరుతో రైతులను దగా చేస్తున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని వారు కోరారు. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అయూబ్ ఖాన్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, కేజీ మహేందర్ రెడ్డి, నర్సిములు, కురుమూర్తి, తౌఫిక్, విష్ణు, హన్మంతు, నాగు నాయక్ కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



కొంకనివానిపల్లి గ్రామానికి చెందిన మహేష్ భార్య సంధ్యకు 2 లక్షల చెక్కును అందజేస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు నాగరాజుగౌడ్, వాకిటి శ్రీహరి

## తెలంగాణ రాష్ట్రం గొప్ప కళకారుడిని కోల్పోయింది..

### సాయిచంద్ మృతి పార్టీకి తిరని లోటు : ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 09 ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్రం ఒక గొప్ప కళకారుడిని కోల్పోయిందని, సాయిచంద్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం గుర్రంగూడలోని సాయిచంద్ నివాసంలో ఏర్పాటు చేసిన దశదినకర్మ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి హజరై సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సాయిచంద్ భార్య, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ 2009 తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వరకు ప్రజలను తన పాటల ద్వారా మేల్కొల్పారన్నారు. జూన్ 6వ తేదీన నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన ప్రగతి సభలో సాయిచంద్ తన ఆటపాటలతో ఉర్రూతలూగించారని ఆయన గుర్తు చేశారు. ఉద్యమ సమయం నుంచి కేసీఆర్ వెంటే నడుస్తూ నేడు ఆయన ఆశీస్సులతో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ సంస్థ చైర్మన్‌గా ఎన్నికయ్యారని, ఇలా అర్ధంతరంగా చిన్న వయస్సులోనే సాయిచంద్ తన జీవితాన్ని ముగిస్తాడని ఎవ్వరూ ఊహించలేదన్నారు. సాయిచంద్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆయన భరోసానిచ్చారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

**పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత...** వెల్దండ మండలం కొట్ర గ్రామానికి చెందిన మహమూదా బేగానికి మంజూరైన రూ.16వేలు, పోతేపల్లి గ్రామానికి చెందిన వసంతకు మంజూరైన రూ.16వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం తన నివాసంలో లబ్ధిదారులకు అందించారు.



సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

## ఎబివిపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం..

**మక్తల్, జూలై 09 ప్రభాతవార్త :** ఎబివిపి 75వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మక్తల్ పట్టణ కేంద్రంలోని రామ్‌లీలా మైదానంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఎబివిపి పూర్వ నాయకులు కొండయ్య నగర అధ్యక్షులు అంజిరెడ్డి జిల్లా నాయకులతో కలిసి పూజా కార్యక్రమం నిర్వహించి ఎబివిపి పతాకావిష్కరణ చేశారు. ఎబివిపి పూర్వ నాయకులు కొండయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులలో జాతీయ భావనలను, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ అనునిత్యం విద్యార్థుల పక్షాన పోరాడుతున్న అతిపెద్ద జాతీయవాద విద్యార్థి సంస్థ ఎబివిపి అన్నారు. తాము పనిచేసే రోజుల్లో ఎబివిపి నాయకులపై కార్యకర్తలపై దేశ విద్రోహ శక్తులు అనునిత్యం దాడి చేసేవారని మావోయిస్టులు నక్సలైట్ల చేతిలో ఎందరో అమరులయ్యారని అయినప్పటికి ఏ మాత్రం వెనకడుగేయకుండా నమ్మిన సిద్ధాంతం కోసం నిరంతరం పని చేశామని ఆ పోరాటమే తనలాంటి వాళ్లను సమాజంలో ఉన్నత స్థాయిలో నిలబడేలా చేసిందని అలాంటి ఎబివిపి సంస్థలో పని చేయడం గర్వకారణమని అన్నారు. ఎబివిపి 75వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 38 మంది రక్తదానం చేయడం ఆనందదాయకంగా ఉందని మనం చేసే చిన్న సహాయంతో ఒకరి ప్రాణాలు నిలబెట్టవచ్చని అన్నారు. కార్యక్రమంలో విభాగ్ సంఘటన మంత్రి రామకష్ణ, జిల్లా కన్వీనర్ నరేష్, ఎస్ఎఫ్ఎస్ సురేష్, అరుణ్, ఇంతియాజ్, వంశీ, చరణ్‌రెడ్డి, వినయ్, శరణ్, నిచల, మహేష్, నిహాల్, రాజు పాల్గొన్నారు.



ఎబివిపి ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేస్తున్న దృశ్యం

## గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్‌కు మద్దతు తెలిపిన వాకిటి శ్రీహరి

**నారాయణపేట ప్రతినిధి, జూలై 09 ప్రభాతవార్త :** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్‌లో జరుగుతున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. గ్రామ పంచాయతీల సిబ్బంది వేతనాల పెంపు, పర్మినెంట్ చేయాలని నిరవధిక సమ్మె చేశారు. ఈసమ్మెకు సంఘీభావం ప్రకటించిన మక్తల్ నియోజకవర్గ నేత నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ పెరుగుతున్న నిత్యావసర ధరలను దృష్టిలో పెట్టుకుని, సిబ్బందికి వెంటనే 30 వేల వేతనాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని 20 సంవత్సరాలైనా పర్మినెంట్ చేయలేదని వెంటనే పర్మినెంట్ చేయాలని, సహజ మరణానికి 5 లక్షల రూపాయలు, ప్రమాద మరణానికి 10 లక్షలు, జిఓ 60 అమలు చేయాలని హెచ్చరించారు. పోరాటానికి మద్దతుగా జిల్లా కార్యవర్గ సభ్యులు డి. కృష్ణారెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రాధా, ఉపాధ్యక్షులు శరణ్, కిసాన్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఎం. నరేష్, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి బుడ్డన్న, రాయికోడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. రవి, గ్రామ అధ్యక్షులు పెద్ద మల్లేష్, డిజె చెన్నప్ప, పాతర్‌చెడ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నందకారి మన్యం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోల్బండ వెంకటేష్ ముఖ్య నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు.



మాట్లాడుతున్న వాకిటి శ్రీహరి

## మేస్త్రీ రాయుడు కుటుంబాన్ని ఆదుకోండి

### - ప్రభుత్వానికి ప్రజా సంఘాల నాయకుల విజ్ఞప్తి - మేస్త్రీ రాయుడుకు ఘనంగా నివాళి

**వీపనగండ్ల, జూలై9, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండలం కల్వరాల కు చెందిన మేస్త్రీ రాయుడు (45) ఆకస్మికంగా మృతి చెందాడు. భవన నిర్మాణ కార్మికునిగా పని చేస్తున్నారని, మృతునికి నలుగురు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆకస్మాత్తుగా మరణించడం వలన కుటంఉబం ఇబ్బందులకు గురి కాకుండా ప్రభుత్వమే ఆర్థికంగా ఆదుకోవాలని ప్రజా సంఘాల నాయకులు, సీపీఎం పార్టీ మేస్త్రీ సంఘాల నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా రాయుడు దహన సంస్కారాల కోసం 10వేలు ఆర్థిక సాయం అందజేశారు. నివాళులు అర్పించిన వారిలో సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఎం. రాజు, మేస్త్రీల జిల్లా సంఘం కార్యదర్శి నిక్సన్, సీపీఎం మండల ప్రధాన కార్యదర్శి బాల్‌రెడ్డి , కల్వరాల గ్రామ తాపీ మేస్త్రీ నాయకులు, కార్మికులు ఉన్నారు.



మేస్త్రీ రాయుడు మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు సిమెంట్ అందజేత...

**కల్వకుర్తి, జూలై 09 ప్రభాతవార్త:**కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామానికి చెందిన కాంపల్లి బాలమ్మ ఇల్లు నిర్మించుకో వడానికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో ఇల్లు అసంపూర్తిగా నిలిచిపోయింది. గత వారంలో పంజుగుల గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహించినటువంటి మెగా వైద్య శిబిరంలో ఉప్పలవెంకటేష్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన ఇల్లు నిర్మాణానికి అవసరమయ్యే సిమెం ట్‌ను అందిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీమేరకు ఆదివారం ఉప్పల ట్రస్ట్‌సభ్యుల సహకారంతో సిమెంట్‌ను అందించారు. కార్యక్ర మంలో తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు దాం మోని గణేష్, రవి, రాజేష్ తదితరులు ఉన్నారు.



## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 09 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా మండల పరిధిలోని చందుపట్ల గేటు దగ్గర శనివారం రాత్రి గుర్తు తెలి యని వాహనం ఢీకొని మహేష్ (23) మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే...నాగర్‌కర్నూల్ మండలం పెద్దపల్లి గ్రా మానికి చెందిన మహేష్ పని నిమిత్తం ప్రతి రోజు జిల్లా కేంద్రానికి వచ్చి పని చేసుకొని తిరిగి రాత్రికి ఇంటికి తన ద్విచక్ర వాహనంపై వెళ్తు న్న క్రమంలో చందుపట్ల గేటు సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మహేష్ అక్కడి కక్కడే మృతి చెందాడు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## నిఖాలో పాల్గొన్న జడ్పీ ఛైర్‌పర్సన్



**గద్వాల ప్రతినిధి, జూలై 09 ప్రభాతవార్త :** పట్టణంలోని కెఎస్ ఫంక్షన్ హాల్‌లో ఎల్‌ఐసి ఛైర్మన్ మెంబర్ రజాక్ కుమారుడి నిఖా వేడుకలో జోగులాంబ గద్వాల జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట శ్రీనాథ్‌రెడ్డి, మద్దిలేటి, ఆలూరు వీరేష్, జైపాల్‌రెడ్డి, ధరూర్ రవి, గార్లపాడు మల్లేష్, ఉరుకుందు, జోషి, సాధిక్, చిట్టిబాబు ఉన్నారు.

## ఘనంగా ఏబీవీపీ 75వ వార్షికోత్సవం

**గద్వాల ప్రతినిధి, జూలై 09 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ ఆవరణలో 75వ అచల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ సందర్భంగా జెండావిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఖగెందర్ హాజరై జెండావిష్కరణ చేశారు. అనంతరం భారతదేశంలో హిందూ వాదంపై చేపట్టిన అనేక సంఘటనల గురించి ప్రస్తావించారు. కార్యక్రమంలో ఎబివిపి జిల్లా కన్వీనర్ సురేష్, పట్టణ కార్యదర్శి గణేష్, రాష్ట్ర కార్యనిర్వహణ సభ్యులు, అశోక్, రఘు, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

**వెల్దండ, జూలై 09, ప్రభాతవార్త:**తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో వెల్దండ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చేపట్టిన సమ్మె ఆదివారం 4వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు బావండ్ల మురళిధర్, కాటమోని యాదయ్యలు మాట్లాడుతూ జీవో నెం.60 ప్రకారం వేతనాలు చెల్లించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించి పర్మినెంట్ చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు సడమోని వెంకటేష్, లక్ష్మీనారాయణ, బొజ్జయ్య, మణిపాల్, విమల్‌నాయక్, వెంకటయ్య, భీమయ్య, నీలమ్మ, నరేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.



# ప్రజల కోసమే ప్రజాహిత పాదయాత్ర..

మొదటి పేజీ తరువాయి భాగం..



ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న అనిరుధ్‌రెడ్డి



అనిరుధ్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న సనీతరావు

పాదయాత్ర సాగనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి పల్లె, ప్రతి వార్డు, ప్రతి తండాలో పర్యటిస్తానని చెప్పారు. ప్రజలు తమ సమస్యలను ఇబ్బం దులను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారామే ఎజెండాగా ముందుకు సాగుతామని, అవినీతి బీఆర్‌ఎస్‌ను అంతం చేయడమే లక్ష్యంగా సాగుతామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500కే సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ.2లక్షల రుణమాఫీ, అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. నిరుద్యోగ భృతి రూ.4వేలు అందజేస్తామన్నారు. తొమ్మిదేండ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిందేమి లేదని, కేసీఆర్ కుటుంబమే బాగుపడంది కాని ఏ ఒక్క వర్గం అభివృద్ధి చెందలేదన్నారు. ఈసందర్భంగా అనిరుధ్‌రెడ్డి పాదయాత్రకు టీపీసీసీ నేతలు కాటం ప్రదీప్‌గౌడ్, సంజీవ్‌ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ నాయకుడకు వంశీచంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన దివ్యాంగులు సదరం సర్టిఫికెట్లకు దరఖాస్తు చేసుకోవాలి..

**- ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ నరేంద్రకుమార్**

**వనపర్తి వైద్య విభాగం,జూలై9,ప్రభాతవార్త:** జిల్లాలో సదరం సర్టిఫికెట్లు పొందని అర్హులైన దివ్యాంగులు జూలై 2023 కి సంబంధించి ఒక నెలకు మాత్రమే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వారం వారం సదరం క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని, సదరం సర్టిఫికెటు పొందని (కొత్త/రెన్యువల్) వారు మీ సేవ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ చేసుకుని మీకు సూచించిన తేదీలలో జిల్లా జనరల్ ఆసుపత్రిలో సంబంధిత డాక్టర్లచే వికలత్వ నిర్ధారణ పరీక్షలు చేయించుకుని అర్హులైన వారు సర్టిఫికెట్లు పొందాలని ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ నరేంద్రకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సదరం వికలత్వ నిర్ధారణ పరీక్షలకు వచ్చే వారు ఆధార్ కార్డు జిరాక్స్, మీసేవ రశీదు, పాత సదరం సర్టిఫికెట్‌తో పాటు పాస్ ఫోటోలు , ఎక్స్‌రే , మెడికల్ రిపోర్టులు తీసుకుని రావాలని, తప్పకుండా మాస్కులు ధరించి సదరం క్యాంపుకు రావాలని ఆయన తెలిపారు. నేటి నుండి మీ సేం కేంద్రాలలో స్లాట్ బుకింగ్ అందుబాటులోకి రానున్నదని ఆయన పేర్కొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు



**ఇటిక్యాల,జులై 09 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చాగాపురం గ్రామానికి చెందిన పలువురు యువకులు మండల కాంగ్రెస్ పా ర్టీ అధ్యక్షుడు రుక్మానందరెడ్డి ఆ ధ్వర్యంలో ఆదివారం శాంతినగర్ లోని ఏఐసిసి కార్యదర్శి అలంపూ ర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమా ర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా మాజీ ఎ మ్మెల్యే సంపత్‌కుమార్‌కు కాంగ్రె స్ పార్టీ కండువాలువేసి పార్టీలోకి ఆహ్వానించి వచ్చే ఎన్నికల్లో కాం గ్రెస్ పార్టీ గెలుపుకోసం పని చే యాలని యువకులను ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మల్లికార్జున్‌గౌడ్, వెంకటే ష్, పరశురాం, రాజు, మహేష్, నరేష్, చిన్న, నారాయణ, శివకుమార్, రాధాకృష్ణ, గోపాల్, ఇంకా పలువురు యువకులు చేరిన వారిలో ఉన్నారు.

# వరిపొట్టు దుమ్ముతో అవస్థలు..

**చిన్నచింతకుంట,జులై 09 ప్రభాతవార్త :** రైస్ మిల్లర్ల నుండి వెలువడే వరిపొట్టు దుమ్ముతో వాహనదారులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఈ వరి పొట్టు దుమ్ము వల్ల కంటి సమస్యలు తలెత్తుతున్నాయని ప్రయాణీకులు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని లాల్‌కోట చౌరస్తాలోని రైస్‌మిల్ నుండి వచ్చే వరిపొట్టు దుమ్మువల్ల అంతరాష్ట్ర రహదారితోపాటు లాల్‌కోట చౌరస్తా నుంచి ఆత్మకూర్ ప్రయాణించే వాహనదారుల



కళ్లల్లోకి వరిపొట్టు దుమ్ము వెళ్లడంతో ప్రమాదాలు సంభవించడంతో పాటు కంటి సమస్యలు వస్తున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైస్‌మిల్‌ను స్టార్ట్ చేసిన ప్రతిసారి వరిపొట్టు దుమ్ము పరిసర ప్రాంతమంతా దుమ్ము నిండుకుని రహదారి కనిపించని పరిస్థితి ఏర్పడుతుందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. వరిపొట్టు దుమ్ము రాకుండా ప్రత్యామ్నయ నిర్మాణాలు చేయడంలో రైస్‌మిల్ యాజమాన్యం గాలికి వదిలేసిందని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరిపొట్టు దుమ్ము వచ్చే రైస్‌మిల్లు యాజమాన్యంపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రయాణీకులు కోరుతున్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**కోయిల్‌కొండ,జులై 09 ప్రభాతవార్త :** మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన వడ్డెరాజు ఆయన భార్య రోడ్డు ప్రమాంలో మృతిచెందడంతో ఆ కుటుంబం ఛిన్నాభిన్నమైంది. కుటుంబానికి పెద్ద దిక్కైన తల్లిదండ్రులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో పిల్లలు అనాధలుగా మారారు. ఈ విషయం తెలుసుకున్న 1999,2000 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు 22 వేల రూపాయల ఆర్థిక సాయం ఆ కుటుంబానికి అందజేశారు. మానవతా దృక్పథంతో ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అం



దించడంతో పలువురు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రామస్వామి, రాఘవేందర్, దిలీప్‌శర్మ, వేణుచారి, ఆనంద్, ఆంజనేయులు, పండరి మల్లేష్ పాల్గొన్నారు.

# కంపెనీలు, ఆర్గనైజర్లు రైతులను ఆదుకోవాలి

**సుంకు రాక నష్టపోయిన**

**పత్తి రైతులను పరిశీలించిన గొంగళ్ల రంజిత్‌కుమార్**

**క్రాసింగ్ సమయం దాటిన మగపూలకు సుంకు రాక నష్టపోతున్న రైతులు**

**నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్**





పత్తి పంటను పరిశీలిస్తున్న గొంగళ్ల రంజిత్‌కుమార్

**గద్వాల ప్రతినిధి,జులై 09 ప్రభాతవార్త :** జిల్లాలో పత్తి పంట వేసి మూడు నెలలు కావస్తున్నా మగపూలకు సుంకు రాకపోవడంతో క్రాసింగ్ చేయలేని పరిస్థితి ఉందని, సమయం దగ్గర పడుతుండడంతో దిగుబడి రాక రైతులు పెట్టుబడి పెట్టి నష్టపోతున్న పరిస్థితి ఉన్నదని, గద్వాల మండలం కాకులరం గ్రామంలో విత్తన పత్తి రైతుల పొలాలను పరిశీలిస్తూ నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ అన్నారు. కాకులారం గ్రామంలో సుమారు 90 ఎరాలకు పైగా రత్న, నూజివీడు, శ్రీరామ, వేద, భవ్య కంపెనీలకు సంబంధించిన సుమారు 42 మంది రైతులు విత్తన పత్తి సాగు చేయగా క్రాసింగ్ సమయం మించిపోయిన ఇప్పటి వరకు మగ పువ్వులకు సుంకు (పుప్పొడి) రావడం లేదని, అలాగే ఎర్ర తెగులు వచ్చి రైతులు నష్టపోతున్నారని ఒకవైపు అధిక పెట్టుబడితో, మరోవైపు పంట నష్టంతో అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతుల కంపెనీలు ఆదుకునే దిశగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని అన్నారు అందుకే మొదటి నుండి రైతులతో ఒప్పందాలు చేసుకోవాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్న నాయకుల అండదండలతో ఆర్గనైజర్లు, కంపెనీలు ఒప్పందాలు చేసుకోకుండా రైతులను దోపిడికి గురి చేస్తున్నారని అన్నారు. గతంలో కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఒప్పందాలు చేసుకుంటామని హామీ ఇచ్చి తుంగలో తొక్కారని విమర్శించారు. ఆయా కంపెనీలు స్పందించి రైతులను ఆదుకోకపోతే నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పోరాటానికి సిద్ధమని అన్నారు. సుంకు రాక నష్టపోయిన రైతులను ఇప్పటిదాకా ఆర్గనైజర్లు, కంపెనీల ప్రతినిధులు గాని వచ్చి పొలాలను పరిశీలించడం లేదని, ప్రశ్నించాల్సిన నాయకులు కంపెనీలకు, ఆర్గనైజర్లకు కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో నష్టపోయిన రైతులు పిట్టల వెంకటన్న, కురువ చిన్న తిమ్మప్ప, గొల్ల సూర్యనారాయణ, గోపాల్, శ్రీను, చింతకాయల రవి, చాకలి రాముడు, తోలరాజు, గరక జయన్న, ఆమోసు, గుర్రం శ్రీను, గోవిందు, హనుమంతు సుమారు 40 మందికి పైగా రైతులతో పాటు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న, నాయకులు తిమ్మప్ప, గట్టు మండల అధ్యక్షుడు బలరాంనాయుడు, ఆలూరు వెంకట్‌రాములు, జగదీశ్, భీమన్‌గౌడ్, భూపతినాయుడు పాల్గొన్నారు.

# నరకప్రాయంగా మారిన మర్రిపల్లి రహదారి..

**పాదచారులు నడువలేని దుస్థితి ఏర్పడినా పట్టించుకోని పంచాయతీరాజ్ అధికారులు**

**మండలంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పంచాయతీరాజ్ రహదారులు**

**ఉప్పునుంతల,జులై 09 ప్రభాతవార్త :** మండలంలోని మర్రిపల్లి, తాడూరు, మర్రిపల్లి నుంచి లక్ష్మాపూర్ కొరటికల్, తిప్పాపూర్ ఆర్అండ్‌బి రోడ్డు నుండి వెల్టూరు వరకు, శ్రీశైలం, హైదరాబాద్ ప్రధాన రహదారిలో ఉన్న ఈరట్వాన్‌పల్లి స్టేజీ నుంచి పెనిమిళ్ల వరకు, కొరటికల్ నుంచి శ్యాండ్ క్వారీ రోడ్డు వరకు ఉన్న రహదారులు పాదచారులు నడువలేని స్థితిలో ఉన్న కనీసం దానిపై మట్టిపోసే నాథుడే కరువయ్యాడని చెప్పవచ్చు. పంచాయతీరాజ్ అధికారులు ఉప్పునుంతల మండలంపైన వివక్ష చూపడంలో ఆంతర్యమేమిటి ప్రశ్నార్థకంగా ఉంది. అసలు మండలంలో పంచాయతీరాజ్ శాఖ ఉందా అని ఆయా గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రం నుంచి ఉమ్మడి మహబూబ్‌నగర్, ప్రస్తుతం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి వెళ్లడానికి అతి తక్కువ దూరం ఉందని భావించి వెళ్లిన వాహన చోదకులకు నరకం చూపిస్తుంది. మర్రిపల్లి, ఉప్పరిపల్లి గ్రామాలకు చెందిన ఇద్దరు ప్రజా ప్రతినిధులు ఉన్నారని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్న సమయంలో మాజీ మంత్రి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు హయాంలో ప్రస్తుతం డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావు, ఆయన సతీమణి అప్పట్లో మర్రిపల్లి గ్రామ సర్పంచ్‌గా పని చేసిన సత్తు రాధికరావు ఆమరణ నిరాహార దీక్షకు పూనుకోవడంతో అప్పటికప్పుడు పంచాయతీరాజ్ అధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయించి బిటి రోడ్డు వేయించారు. అప్పటి నుండి పంచాయతీరాజ్ అధికారులు మర్రిపల్లి మార్గం



గోతులు ఏర్పడి, కంకరతేలి నరక ప్రాయంగా మారిన ఉప్పునుంతల మర్రిపల్లి రోడ్డు

గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. ఉప్పునుంతల నుంచి మర్రిపల్లి వరకు గోతులు ఏర్పడి, కంకర తేలడంతో వాహనాల సంగతి దేవుడెరుగు ఆ మార్గంగుండా వెళ్లే పాదచారుల పరిస్థితి దయనీయంగా మారింది. ఆ మార్గం గుండా వెళ్లిన ప్రతి వాహన చోదకులు, పాదచారులు ప్రజా ప్రతినిధుల మీద, పంచాయతీరాజ్ అధికారుల మీద దుమ్మెత్తి పోస్తున్నారు. పంచాయతీ అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మర్రిపల్లి మార్గం ఉదాహరణగా చెప్పవచ్చున్నారు. డిసిసిబి డైరెక్టర్, ఉప్పునుంతల సింగిల్ విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావు ప్రజల గోడు, వాహన చోదకులు పడుతున్న ఇబ్బందులను, పాదచారుల గోస చూసి చలించి వెంటనే అచ్చంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ప్రభుత్వ విప్ పంచాయతీరాజ్ అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించారు. నిధులు మంజూరైనా రోడ్డు పనులు చేయకుండా నిర్లక్ష్యం చేయడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఈ మార్గంగుండా వెళ్లే ప్రజా ప్రతినిధులు ఘెరావ్ చేస్తే తప్ప పరిష్కార మార్గం లేదని ఉప్పునుంతల, మర్రిపల్లి, ఉప్పరిపల్లి గ్రామాల ప్రజలు సన్నద్ధం అవుతున్నారని అన్నారు. అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని అన్న చందంగా మారిందని మర్రిపల్లి రోడ్డు, నిధులు మంజూరైనప్పటికి పనులు చేయించడంలో పంచాయతీరాజ్ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి మండలంలోని పంచాయతీరాజ్ పరిధిలోని రోడ్ల దుస్థితి, ప్రజల గోడును పట్టించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# అమరచింతలో ఘనంగా ఏబీవీపీ 75వ వార్షికోత్సవం

**అమరచింత,జూలై9,ప్రభాతవార్త:** అచల భారతీయ విద్యార్థి పరిషత్ అమరచింత మండల పట్టణ శాఖ ఆధ్వర్యంలో 75వ వార్షికోత్సవాన్ని జడ్పీహెచ్‌ఎస్ దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 75వ వార్షికోత్సవంలో భాగంగా ఏబీవీపీ జెండాలతో అమరచింత పుర వీధుల గుండా శోభయాత్ర కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల దగ్గర ఏబీవీపీ టౌన్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ రెడినడ , స్వామి వివేకానంద భరతమాత చిత్రపటాలకు పూలమాల వేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మండల కన్వీనర్ అచల్ ఏబీవీపీ జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా నాయకులు వినోద్ కుమార్ మాట్లాడుతూ... జాతీయతవాద వ్యక్తి నిర్మాణం ద్వారా జాతీయపునర్నిర్మాణమే లక్ష్యంగా శివాజీ , స్వామి వివేకానంద లే మన వారసత్వ సాక్ష్యంగా దేశభక్తి ఊపిరిగా , దేశమే ప్రాణంగా అమరవీరుల స్ఫూర్తిగా విశ్వ గురువులుగా భారతదేశాన్ని మార్చడమే ధ్యేయంగా విద్యార్థులను నాయకులుగా భవిష్యత్తుకి వారసులుగా స్వార్థపరులుగా నిస్వార్థంగా విద్యారంగం సామాజిక జాతీయ సమస్యలపై నిరంతరం పోరాడుతూ దేశ విద్రోహ శక్తులకు సింహస్వప్నంగా మారిన ప్రపంచ అతిపెద్ద జాతీయ విద్యార్థి దేశభక్తి సంస్థగా రూపుదిద్దుకుని నేటికీ 74 ఏళ్ల పూర్తి చేసుకుని 75వ వసంతం చేరుకున్న తరుణాన్ని విద్యార్థి పరిషత్ కార్యకర్తలకు విద్యార్థులకు అందరికీ జాతీయ విద్యార్థి దినోత్సవ శుభకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద సంఖ్యలో సభ్యత్వం కలిగిన విద్యార్థి సంస్థగా అచల భారత విద్యార్థి పరిషత్ ఎదిగిందని అనేక రకాల ఉద్యమాలతో విద్యార్థుల కోసం పోరాడే విద్యా సంస్థ అని తెలంగాణ ఉద్యమంలో కూడా ఏబీవీపీ అనేక రకాల కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణ వచ్చే వరకు పోరాడిన విద్యా సంస్థ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ రాజేష్, మండల నాయకులు రవి వర్మ, ప్రశాంత్, వంశీ, కడుదాస్ రాజేష్, కార్తీక్, సందీప్, సివి మహేష్, ఉదయ్, విఘ్నేష్, భరత్, నవీన్, రామకృష్ణ, వివేక్ తదితరులు పాల్గొన్నారు.





ఏబీవీపీ 75వ వార్షికోత్సవం నిర్వహిస్తున్న ఏబీవీపీ నాయకులు

## విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం

# జూలై 12న రాష్ట్ర విద్యా సంస్థల బంద్

**వనపర్తి టౌన్,జూలై9,ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతు ఈనెల 12న పాఠశాలలు, ఇంటర్ కళాశాలలు బంద్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. జిల్లా కేంద్రంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో విద్యార్థి సంఘాల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది , ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వంశీ, పీడీఎస్‌యు జిల్లా అధ్యక్షులు గణేష్ లు మాట్లాడుతూ... రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేటు ఫీజులు దందా కొనసాగుతున్న ఇప్పటికీ ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంత్రులు ఉప సంఘం, తిరుపతిరావు కమిటీ రిపోర్టు బహిర్గతం చేయకపోవడం చూస్తే ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు ఉందని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా యూనిఫామ్ ఇవ్వలేదు అని, కొన్ని టైటిల్స్ పాఠ్య పుస్తకాలు పంపలేదు, చదువులు చెప్పే టీచర్లు లేరు, పారిశుద్ధ్య కార్మికులు లేరు అని, అనేక సమస్యలతో విద్యా సంవత్సరం ప్రారంభమైన నిర్దిష్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవడం లేదు అని, తాగునీరు, మధ్యాహ్న భోజనం బిల్లుల పెండింగ్,మూత్రశాలలు, సరైన మౌళిక సదుపాయాలు లేక ప్రభుత్వ విద్యారంగం గొల్లుమంటుందని, మన ఊరు మన బస్తి నిధులు గుత్తేదారులు తూతూ మంత్రంగా మాత్రమే పనులు జరిగాయని, కానీ ఎక్కడ సరిగ్గా పాఠశాలలకు ఉపయోగపడింది లేదని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం హామీ అందని ద్రాక్షగా మారిందన్నారు. రాష్ట్రంలో భారీ సంఖ్యలో టీచర్స్, లెక్చరర్స్ ఖాళీలు ఉన్నాయని, వాటి భర్తీ చేయడం లేదు అని, ఒక్క డీఎస్సీ కూడా ఇప్పటి వరకు వేయలేదు అని, అందుకే ఈ సమస్యలను పరిష్కారం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను కదిలించి బంద్ నిర్వహిస్తున్నామని ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. వనపర్తి జిల్లావ్యాప్తంగా బంద్ విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు యుగంధర్, పీడీఎస్‌యు నాయకులు అశోక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అనిరుధ్‌రెడ్డిని సన్మానించిన ప్రదీప్‌కుమార్‌గౌడ్

**దేవరకద్ర,జులై 09 ప్రభాతవార్త:** టీపీసీసీ ప్రధానకార్యదర్శి,జడ్చర్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు జనంపల్లి అనిరుధ్‌రెడ్డిని ఆదివారం దేవరకద్రకు చెందిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ ఘనంగా సన్మానించారు. అనిరుధ్ రెడ్డి ప్రారంభించిన మొదటి రోజు జనహిత పాదయాత్రలో ప్రదీప్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను ప్రదీప్‌కుమార్‌గౌడ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంజీవ్‌ముదిరాజ్, టీపీసీసీ ఓబిసి ఉపాధ్యక్షుడు రాజమూరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# దేవరకద్రలో జోరుగా కాంగ్రెస్ పోస్టర్ల ఏర్పాటు

**దేవరకద్ర,జులై 09 ప్రభాతవార్త:** దేవరకద్రలో గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల పోస్టర్లను ఏర్పాటు చేస్తున్నారు.దేవరకద్రకు చెందిన టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి యువసేన నాయకులు వాటిని మండలంలోని అన్ని గ్రామాలలో ఏర్పాటు చేస్తున్నారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేసే పనుల వివరాలను అందులో ముద్రించారు.హస్తానికి 5వేళ్ళు...ప్రజలకు 5మేళ్ళు అనే నినాదంతో ఈ పోస్టర్లను ముద్రించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని అందులో పేర్కొన్నారు.అలాగే రైతన్నకు రూ.2లక్షల రుణమాఫీ,ఇందిరమ్మ ఇంటికి రూ.5లక్షల సాయం, మొదటి ఏడాదికి 2లక్షల ఉద్యోగాల భర్తీ,వృద్దులు,వితంతువులు,బీడీవర్కర్లు, ఒంటరి మహిళలు,కల్లుగీత కార్మికులు,చేనేత కార్మికులు,ఎయిడ్స్ భాధితులు, ఫైలేరియా,డయాలసిస్‌ల వారికి చేయూత కింద ప్రతి నెల పెన్షన్ రూ.4వేలు చొప్పున ఇస్తామని ఆ పోస్టర్లలో పేర్కొన్నారు.




# కొనసాగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె..

**- 4వ రోజు సమ్మె శిబిరం దగ్గర కార్మికుల ప్రతిజ్ఞ**

**- ఆకలి మండల పోరాటం ఆగదు**

**- సీఐటీయు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు**

**వనపర్తి టౌన్,జూలై9,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్త గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె ఆదివారం 4వ రోజుకు చేరుకుంది. సీఐటీయు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు కార్మికులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. నాటి నుండి గ్రామ పంచాయతీ కార్మికులు 11వ పీఆర్‌సీని వర్తింపజేయాలని పోరాటాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు నిర్వహణకు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి నిత్యం కృషి చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 48ని తీసుకువచ్చి పాఠశాలలను , ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని అదనపు పని వారిని వేసింది తప్ప వేతనాలను చెల్లించడంలో ఇతర సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపలేదన్నారు. జీవో నంబర్ 51 తీసుకువచ్చి కార్మికుల పని భద్రతను దూరం చేసి మల్టీపర్పస్ వర్కర్స్‌గా మార్చి వేసి



మాట్లాడుతున్న పుట్ట ఆంజనేయులు

పని భారాన్ని పెంచిందన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులందరికీ కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ , పెన్షన్ , ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని , ప్రమాద భీమా 10 లక్షల రూపాయలు చెల్లించాలని , 60 సం.లు నిండిన వారికి ఐదు లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలను కలుపుకుని జూలై 6వ తేదీ నుండి గ్రామ పంచాయతీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలోకి వెళ్లారు. రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపి గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్ పరిష్కారం కోసం చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు రాములు, నాయకులు మద్దిలేటి, గ్రామ పంచాయతీ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ వనపర్తి మండల నాయకులు రాములు, రాజు, రామ్‌చందర్, సతీష్, హనుమంత్ నాయక్, చంద్రయ్య, శ్రీను, పెంటన్న, మోహన్, గునెమ్మ, ప్రమీల, నాగమ్మ, నారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



**కోయిల్‌కొండ,జులై 09 ప్రభాతవార్త :** మండలంలో పలు అభివృద్ధి పనులకు నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఆదివారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని మండల ప్రజా పరిషత్ ప్రహరీగోడ ప్రారంభోత్సవం చేసి అక్కడి నుంచి మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. మండల కేంద్రంలో వెలసిన అతి ప్రాచీనమైన వడన్న దర్గాను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడే మిషన్ భగీరథ మంచినీటి ట్యాంకును ప్రారంభించారు. అనంతరం మండలంలోని అంకిళ్ల గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు రవిందర్‌రెడ్డి, ఎంపిపి శశికళ భీంరెడ్డి, మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు బి. కృష్ణ, సింగిల్ విండోఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి బి. కృష్ణ, జిల్లా రైతు సమన్వయ కమిటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, వడన్న, దర్గా ఆలయ అర్చకులు సయ్యద్ జులాలుద్దిన్, అంకిళ్ల సర్పంచ్ రజిత రవిందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చర్లలకు దరఖాస్తుల ఆహ్వానం..

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 23, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) గెస్ట్ లెక్చరర్లుగా పని చేసేందుకు అర్హత మరియు ఆసక్తి ఉన్నవారి దరఖాస్తు చేసుకోవాలని డీఈవో రవీందర్, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ మేరజుల్లాఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫిలాసఫీ, సోషియాలజీ, సైకాలజీ,సైన్స్ అండ్ పెడగాజి, మ్యాథమెటిక్స్ అండ్ పెడగాజి, సోషల్ సైన్స్ అండ్ పెడగాజి, ఇంగ్లిష్,తెలుగు, కంప్యూటర్ ఎడ్యుకేషన్,విజ్యువల్ ఆర్ట్స్ అండ్ ఆర్ట్స్, హెల్త్ అండ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌తోపాటు ఉర్దూ మీడియంలో సైన్స్ అండ్ పెడగాజి, ఫిలాసఫీ, సోషియాలజీ, మ్యాథమెటిక్స్ అండ్ పెడగాజి, సోషల్ సైన్స్ అండ్ పెడగాజి సబ్జెక్టుల్లో ఖాళీలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పీజీ, ఎంఈడీ అర్హత కలిగి ఉండాలి. హెల్త్ అండ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎంపీడీ , అదేవిధంగా విజ్యువల్ ఆర్ట్స్‌కు పీజీ లేదా బ్యాలలర్ డిగ్రీ ఫైన్ ఆర్ట్స్, మ్యూజిక్,డ్యాన్స్, థియేటర్ మొదలుగునవి అర్హత కలిగి ఉండాలన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు ఈనెల 30లోగా తమ దరఖాస్తులను విద్యార్థుల ధ్రువపత్రాలతో సహా డైట్ కళాశాలలో సమర్పించాలని సూచించారు పూర్తి వివరాలకు 9949993714 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## మృతుడి కుటుంబాకి పరామర్శ...

**కల్వకుర్తి, జూలై 09 ప్రభాతవార్త:**కల్వకుర్తి మండలంలోని కుర్మిద్ద తండాలో అనారోగ్యంతో బాధప డుతూ మృతి చెందిన దశరథం కుటుం బాన్ని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మె ల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి మృతుడి కు టుంబాన్ని పరామర్శించి కుటుంబ స భ్యులను ఓదార్చారు. మృతుడి కుటుం బానికి ఆర్థిక సహాయం అందించి అం డగా నిలుస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా కాంగ్రెస్ కార్యకర్త తారాసింగ్ భార్య గాయపడి కాలు విరగడంతో ఆ మెను పరామర్శించి వైద్య ఖర్చుల ని మిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కుటుంబాలకు అండగా ఉంటుం దన్నారు. కార్యకర్తలు మనోధైర్యంగా ఉండాలని,రాబోవుఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయం కోసం సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు రాహుల్, ఖదీర్, జగన్, తారాసింగ్, వాల్యానాయక్, మన్సూర్, షాకేర్, వంశీ, సుదర్శన్, మురళి, తాండ వాసులు తదితరులు ఉన్నారు.

## నేడు నెహ్రూ యువ కేంద్రంలో యువ ఉత్సవ్

**గద్వాల ప్రతినిధి,జులై 09 ప్రభాతవార్త :** యువ ఉత్సవ కార్యక్రమం నేడు ఉదయం 10.30 గం.ల కు స్థానిక గద్వాల పట్టణంలోని ఎంఎఎల్‌డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్ ప్రాంగణంలో భారత ప్రభుత్వం యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నెహ్రూయువ కేంద్రం మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో యువజన ఉత్సవాలు జరగనున్నాయి. 15 సంవత్సరాల నుండి29 సంవత్సరాల వయసు వరకు గల యువతీ యువకులు పాల్గొని కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ సందర్భంగా డ్రాయింగ్, ఫోటోగ్రఫీ, డాన్స్, వ్యాకరణ, పెయింటింగ్, సింగింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు (గ్రూప్, సోలో) పోటీలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అడిషనల్ కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య, మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్,స్థానిక నాయకులు, జిల్లా స్థాయి అధికారులు, దాదాపు 500ల మంది యువత పాల్గొంటారని జిల్లా యువజన అధికారి కోటానాయక్ తెలిపారు.

## పక్షపాత బాధితుడికి వీల్‌చైర్ అందజేత...

**వెల్దండ,జులై 09, ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల ఈదమ్మబండ తాండకు చెందిన నేనావత్ లోక్యానాయక్ ఇటీవల పక్షపా తానికి గురై నడవలేని స్థితికి చేరుకు న్నాడు. లోక్యానాయక్‌కు ఆదివారం సింగిల్‌విండో వైస్ ఛైర్మన్ సంజీవ్‌కు మార్‌యాదవ్, జీయాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జం గయ్యయాదవ్‌లు బాధితుడిని పరామ ర్శించి వీల్‌చైర్‌ను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మె రుగైన వైద్య కోసం వైద్యుల సలహాలు, సూచనలు పాటించి త్వరగా కోలుకోవా లన్నారు. కార్యక్రమంలో నాయకులు గండయ్య, నారాయణనాయక్, రాజుయాదవ్, శ్రీనివాస్, కోటి, నిజాం, మల్లేష్, శంకర్, దుద్య పాండు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఏబీవీపీ అవిర్భావ దినోత్సవ వేడుకలు

**వెల్దండ, జులై 09, ప్రభాతవార్త:**వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఏబీవీపీ 76వ అవిర్భావ దినోత్సవ వే డుకలను వెల్దండ మండల శాఖ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నగర కార్యదర్శి ఉమేష్ ఏబీవీపీ జెండాను ఆవిష్కరించి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ సం దర్భంగా పలువురు ఏబీవీపీ నాయకు లు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పై నిరంతరంగా ఏబీవీపీ పోరాటం చేస్తూ ఎన్నో సమస్యలను పరిష్కరిం చిందన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సూదకుమార్, చరణ్, శ్రీకాంత్, అనిల్, సిద్దార్, మహేష్, దీక్షిత్, సంజయ్, సాయి, గణేష్, నిశాంత్, మణికంఠ,అభిరామ్ తదితరులు ఉన్నారు.

## బాలిక ఆరోగ్యానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 09 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ పట్టణంలోని 14వ వార్డుకు చెందిన ఎండీ.ఖాసీంకాన్ కుమార్తె తస్లీం ఫిర్దో స్ ఖతోన్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరారు. డాక్టర్లు బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించి బ్రెయిన్ ట్యూమర్ ఉందని, ఆపరేషన్ చేయాలని సూ చించడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న క్రమంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే రూ.5లక్షల ఎల్‌ఓసీ చెక్కును ఆదివారం బాధిత కుటుంబసభ్యులకు అందించి అండగా నిలిచారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## అర్హులైన ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలి: సీపిఎం

**ఉండవెల్లి,జులై09 ప్రభాతవార్త :**మండలవ్యాప్తంగా ఇండ్లు,ఇండ్లస్థలాలు లేని వారిని గుర్తించి తక్షణ మే వారికి స్థలాలు మంజూరు చేసి ఇం డ్లనిర్మాణం చేపట్టాలని కోరుతూ సిపిఐ ఎం పార్టీ ఉండవెల్లి మండల కమిటి ఆ ధ్వర్యంలో ఉండవల్లిలో ఇంటింటి సర్వే నిర్వహించి వారికష్టాలను తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకు లు మాట్లాడుతూ, గత తొమ్మిది సంవత్సరాల నుండి అర్హులైన వారికి ఇండ్లు,ఇండ్లస్థలాలు ఇవ్వకపోవడంతో గ్రామంలోని అనేక కుటుంబాలు దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నాయని సిపిఎం



పార్టీ సర్వేలో భయంకరమైన నిజాలు బయ టపడటం గ్రామంలోని కొన్ని కుటుంబాలు అంజనమ్మ, లోకమ్మ లాంటి కుటుంబాలు ఎన్నో నరకయాతన అనుభవిస్తూ కాపురాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని,నాలుగు గజాల గుడిసె వేసుకుని పిల్లలతో జీవనాన్ని కొనసాగిస్తున్న కుటుంబా లు వేళల్లో ఉన్నాయని, ఇలాంటి వారికోసం పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం అయిందని సర్వేలో వచ్చిన నిజాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు ఈనెల 10 జులైన ఉండవెల్లి మండ ల తహసిల్దార్‌కు లబ్దిదారులతో కలిసి ధర్నా నిర్వహించి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని అన్ని గ్రామాల పేదలు, ఇళ్ల స్థలాలు, ఇండ్లు లేని వారందరు తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమానికి హాజరు కావాలని సిపిఐఎం పార్టీ మండల కార్యదర్శి సింగరాజు, మద్దలేటి, మండల కమిటి సభ్యులు మాసపోవు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు జికె ఈదన్న ప్రజలను కోరారు. కార్యక్రమంలో గడ్డం వెంకట్రాముడు, నరసింహ, వెంకటేశ్వర్లు, శేఖర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# దళితుల అభ్యున్నతికి కృషిచేసిన నాయకుడు సీఎం కెసిఆర్..

**ధరూర్,జులై 09 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నెట్టెంపాడు గ్రామానికి చెందిన కతలప్ప తండ్రి కర్రెప్పకి దళితబంధు లబ్దిదారులకు ఎంపికైన రూ. 10లక్షల వ్యయంతో కోళ్లఫారం మంజూరు కావడం జరిగింది. యూనిట్‌ను గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఎమ్మెల్యేకు లబ్దిదారులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో కప్పి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ దళితుల కోసం దళతబంధు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఏ ప్రధాన మంత్రికి, ఏ ముఖ్యమంత్రికి రాని ఆలోచన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కెసిఆర్‌కు రావడం జరిగింది. దళితులు కూడా ఆర్థికంగా ఎదగాలని వారు నలుగురికి ఉపాధి కల్పించే విధంగా ఉండాలని దళితులు గతంలో ఓట్లు వేసే యంత్రాలుగా ఉపయోగించుకున్నారు తప్ప వారికి ఏ మాత్రం కూడా ఇలాంటి ఆర్థికంగా సంబంధించిన పథకాలు గాని ప్రయోజనాలు గాని ప్రవేశపెట్టలేదన్నారు. అదేవిధంగా ఎస్సీ కార్పోరేషన్ ద్వారా దళితుల మహిళలకు కుట్టు మిషన్లు, కుటీర పరిశ్రమలకు సంబంధించిన పరికరాలను అందజేస్తూ వారికి అన్ని విధాలుగా అండగా నిలిచే నాయకులు సీఎం కెసిఆర్ అని పేర్కొన్నారు. దళితులు కూడా ఆత్మ ధైర్యంతో బతికేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు అన్ని విధాలుగా అండగా నిలిచిన

### దళితబంధు పథకం దేశానికి ఆదర్శం



కోళ్లఫారం యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

నాయకుడు సీఎం కెసిఆర్ అన్నారు. దళితబంధు ద్వారా ప్రతి ఒక్క దళిత బిడ్డ అభివృద్ధి చెందాలని ఆర్థికంగా ఎదగాలన్నది ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపిలు నజీమున్ని సాబేగం, విజయ్, రాజారెడ్డి, జడ్పీటిసి పద్మా వెంకటేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపిపి వీరన్న, ఆలయ కమిటి ఛైర్మన్ వెంకట్రామిరెడ్డి,సర్పంచ్‌లు, ఎంపిటిసి బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి,భీమ్‌రెడ్డి, భాస్కర్, రామకృష్ణ నాయుడు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# పంటల సస్యరక్షణలో జాగ్రత్తలు పాటించాలి...

**ధరూర్,జులై 09 ప్రభాతవార్త :** దేశి 2022,23 ఐదవ బ్యాచ్ దేశి క్లాసులు 40 థియరీ క్లాసుల ఎనిమిది క్షేత్ర ప్రదర్శనలు నిర్వహిస్తారు.అందులో భాగంగా రెండవ క్షేత్ర ప్రదర్శనలో భాగంగా టీఎస్ విజయవర్ధని ఆయిల్ పామును సందర్శించడం, ఆయిల్‌పామ్ మేనేజర్ సుదాకర్‌రెడ్డి వివరిస్తూ నర్సరీ, మొక్కల గురించి డెమో ప్లాంటును నిర్వహించడం జరిగింది. మొక్కల ఎరువుల యాజమాన్య గురించి తగిన సస్యరక్షణ చర్యలు తగిన జాగ్రత్తలు పాటిస్తేనే అధిక దిగుబడులు సాధించవచ్చని దేశి ట్రైనర్ సురేష్‌గౌడ్ అన్నారు. క్షేత్ర ప్రదర్శనలో భాగంగా ఇటిక్యాల మండలం బీచుపల్లి ఆయిల్ షెడ్ నర్సరీని దేశి డీలర్లతో కలిసి ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయిల్ పామ్ తోటల సాగు లాభాలు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడిపై డీలర్లకు అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్రానికి సుమారు 3.66 లక్షల టన్నుల పామ్ ఆయిల్ అవసరం కాగా ప్రస్తుతం 39,346 టన్నుల ఉత్పత్తి మాత్రమే జరుగుతుంది. ఈ కొరతనే అధిగమించటానికి 2,50 లక్షల ఎకరాల పామ్ ఆయిల్‌సాగు చేయాల్సి ఉంది. పామాయిల్ పంట ఎకరానికి 18నుండి 12 టన్నుల గెలలతో ఒక్కసారి సాగు చేస్తే 25నుండి 30సంవత్సరాల వరకు వస్తుంది. సంవత్సరానికి సుమారు ఒక్క లక్ష 20 వే నుండి ఒక్క లక్ష 50 వేల వరకు ఆదాయం పొందవచ్చు. ఆయిల్ పామ్ ఎక్కువ దిగుబడి ఇచ్చుటకు సమృద్ధిగా సాగునీరు అవసరం వేసవికాలంలో కూడా పుష్కలంగా నీరందించే బోరు బావుల కింద సాగుచేయడం మేలు. ఒక ఎకరా వరి సాగుకు అవసరమయ్యే నీటితో మూడు నుండి నాలుగు ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేపట్టవచ్చు. రాష్ట్రంలో 11 కంపెనీలు ఆయిల్‌పామ్ సాగు చేపట్టడానికి ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నారు. ఆయిల్ పామ్ తోటలో మొక్కల మధ్య దూరం ఎక్కువ కనుక తొలి మూడు సంవత్సర కాలంలో అంతర్ పంటలు పండించి ఆదాయం పొందవచ్చు. ఒక పామాయిల్ మొక్క 193 రూపాయలు కాగా సబ్సిడి కింద రైతుకు 20 రూపాయలకు మాత్రమే మొక్కను అందిస్తున్నారు. ఒక ఎకరా సంవత్సరానికి 4,200ల పెట్టుబడి ప్రభుత్వం అందిస్తుంది. బిసిలకు 90శాతం సబ్సిడి ఇస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు 100శాతం సబ్సిడి వస్తుంది. సాగులో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలుతెగులు చీడ పీడల నివారణపై దేశి డీలర్లకు, రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపడితే రైతులు అధిక లాభాలు ఆశించవచ్చని ఆయన సూచించారు. కార్యక్రమంలో దేశి డీలర్లు పాల్గొన్నారు.



పామాయిల్ పంటను పరిశీలిస్తున్న దృశ్యం

# వ్యక్తి నిర్మాణం ద్వారానే జాతి పునర్నిర్మాణం సాధ్యం ..

**- ఘనంగా ఏబీవీపీ 75వ ఆవిర్భావ దినోత్సవం**

**- ఏబీవీపీ పాలమూరు విభాగ్ కన్వీనర్ సందీప్**

**వనపర్తి టౌన్,జూలై9,ప్రభాతవార్త:** వ్యక్తి నిర్మాణం ద్వారానే జాతి పునర్నిర్మాణం సాధ్యమవుతుందని ఏబీవీపీ పాలమూరు విభాగ్ కన్వీనర్ సందీప్ అన్నారు. ఏబీవీపీ వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ 75వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... 1949 జూలై 9న అతి కొద్దిమందితో ప్రారంభమైందని,35లక్షలకు పైగా సభ్యత్వాలు నమోదయ్యాయని, కేవలం విద్యారంగ సమస్యలే కాకుండా సామాజిక దృక్కోణంలో కూడా ఏబీవీపీ పని చేస్తుందన్నారు. వివిధ రకాల అయామాలు, కార్యక్రమాలతో విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేలా క్రమశిక్షణతో ముందుకు వెళ్తుందని,తెలంగాణకొరకు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఏబీవీపీ తెలంగాణ రణభేరిపేరుతో లక్షమందితో నిజాం కళాశాల ప్రాంగణంలో బహిరంగసభ 23 జనవరి 2010న నిర్వహించడం చారిత్రాత్మక విషయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుష్మా స్వరాజ్ హాజరయ్యారని, నా రక్తం నా తెలంగాణ అనే నినాదంతో ఒకే రోజు 20వేల మందితో రక్తదానం చేయించి ఏబీవీపీ రికార్డు సాధించిందని ఆయన అన్నారు. విద్యార్థి ఉద్యమంలో ఎంతో మంది కార్యకర్తలు నర హంతక రాడికల్ సభ్యుల చేతిలో హత్య చేయబడి ఈ భరతమాత ఒడిలో ఒరిగారని ఆయన తెలిపారు. జ్ఞానం, శీలం, ఏకత పరిషత్ ప్రత్యేకత అంటూ అటక్‌నుండి కటక్‌వరకు కాశ్మీర్‌నుండి కన్యాకుమారి వరకు విస్తరించి ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకన్వీనర్ జగదీష్,నగర కార్యదర్శి బాలకృష్ణ, జోనల్ ఇంచార్జ్ వంశీ,కేదరనాథ్,శివ,అరవింద్,సాయి,పవన్, శ్రీకాంత్,దేవు,రిషి,బంగారు బాబు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.





ఏబీవీపీ జెండావిష్కరణ చేస్తున్న ఏబీవీపీ నాయకులు

# గృహలక్ష్మి పథకం కోసం ప్రజలు ఎదురుచూపులు..

**ఇల్లు కట్టుకునే వారికి పథకం మంజూరు చేయాలంటున్న ప్రజలు**

**ఇటిక్యాల,జులై 09 ప్రభాతవార్త :** గ్రామాలలో సొంత స్థలం లేదా ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలంలో ఇండ్లను నిర్మించుకునేందుకు గృహలక్ష్మి పథకం ప్రభుత్వం తీసుకొచ్చింది. ప్రభుత్వం జులై నెలలో లబ్దిదారులను ఎంపిక చేస్తామన్న ప్రభుత్వ దేశాలు ఇప్పటికి అమలు కాలేదు.ప్రజలు వారి సొంత స్థలంలో ఇండ్లను నిర్మించుకునేందుకు గృహలక్ష్మి పథకం కోసం ఎదురు చూస్తున్నారు. అయితే ఇళ్ల మంజూరులో స్థానిక ఎమ్మెల్యేకే అధికారాలు ఉంటాయని ప్రభుత్వం చెప్పడంతో ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.ప్రతి నియోజకవర్గానికి 3 వేల ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ఇప్పటికే రెండు నెలల క్రితం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించారు. జులై నెలలో ఇల్లు నిర్మాణనికి గృహలక్ష్మి పథకాన్ని ప్రారంభిస్తామని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిన నేటికి మార్గదర్శకాలు రాకపోవడంతో గృహలక్ష్మి పథకం కోసం అధికారుల చుట్టు తిరుగుతున్నారు. ఇళ్ల నిర్మాణాల లబ్దిదారుల ఎంపిక కలెక్టర్లకు ఉంటుందని ప్రభుత్వం చెప్పిన నేటికి గృహలక్ష్మి పథకం కింద అర్హులైన వారి నుండి దరఖాస్తులను తీసుకోలేదు. లబ్దిదారుల ఇష్టప్రకారం గ్రామాలలో సొంత స్థలం ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలంలో గృహలక్ష్మి కింద ఇల్లు నిర్మించుకునేదుకు ప్రజలు ఆసక్తి చూపుతుండగా అయితే లబ్దిదారులు ఎంపికలో స్థానిక ఎమ్మెల్యేకే అధికారాలు ఉంటే అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో తమ పార్టీ కార్యకర్తలకు ఇప్పించుకునేందుకు అవకాశం ఉంటుందని గ్రామాలలో అర్హులైన వారికి జిల్లా కలెక్టర్ ఇల్లు కట్టుకునేందుకు గృహలక్ష్మి పథకం మంజూరు చేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. అయితే తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాలలో అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మిస్తామని ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చింది. అయినా తొమ్మిదేళ్లు అవుతున్న ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వకపోవడం అంతేకాక ఐదేళ్ల క్రితం మండల కేంద్రంలో 20 ఇండ్లు మంజూరు అయిన ఇళ్ల నిర్మాణానికి కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. గ్రామాలలో డబుల్ బెడ్‌రూం ఇండ్లకు స్థలాలు లేకపోవడం కూడా కారణమైంది. దీంతో ప్రభుత్వం ఆలోచించి లబ్దిదారులు ఇష్టపూర్వకంగా ఎలాగైనా ఇల్లు కట్టుకునే విధంగా మూడు లక్షల రూపాయలు ఇచ్చేందుకు గృహలక్ష్మి పథకం కొత్తగా తీసుకొచ్చింది. ముఖ్యమంత్రి కెసిఆర్ రెండు నెలల క్రితమే గృహలక్ష్మి పథకం జులైలో ప్రారంభిస్తామని చెప్పిన నేటి వరకు మార్గదర్శకాలు విడుదల కాలేదని తెలుస్తుంది. గృహలక్ష్మి పథకంలో ప్రజా ప్రతినిదుల పాత్ర లేనట్లయితే అర్హులైన ఇల్లు కట్టుకునే వారికి అవకాశం కలుగుతుందని ప్రజలు వాపోతున్నారు.

# కొనలేం... తినలేం...

**- కొండెక్కిన కూరగాయలు - రూ.150కి చేరిన టమోటా**

**- డబుల్ సెంచరీ కొట్టిన పచ్చిమిర్చి**

**వనపర్తి,జూలై9,ప్రభాతవార్త:** టమోటా సహ కూరగాయల ధరలన్ని కొండెక్కి కూర్చున్నాయి. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తోడు తీవ్రమైన ఎండల కారణంగా దిగుబడులు తగ్గిపోవడంతో కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో కేజీ రూ.15 - 30 గా ఉన్న టమోటా ప్రస్తుతం రూ.120కి చేరింది. కేజీ రూ.30 నుండి 60గా ఉన్న పచ్చిమిర్చి రూ.100కు చేరువైంది. వంకాయ, బీరకాయ, దొండకాయ, బెండకాయ, కాకర కాయ కేజీ రూ.50 నుండి రూ.60 మధ్య ఉంది. ఆకుకూర కట్ట సైతం రూ.15 నుండి 20 లకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. అల్లం కేజీ రూ.250 నుండి రూ.300 లకు పలుకుతోంది. రూ.180 నుండి 200 మధ్య ఉన్న కేజీ చికెన్ ప్రస్తుతం రూ.300 లకు చేరువలో ఉంది. పెరిగిన కూరగాయల ధరలు వినియోగదారులను బెంబేలెత్తిస్తుంటే, వ్యాపారాలు తగ్గిపోయాయని వ్యాపారులు వాపోతున్నారు.



పట్టణంలో మార్కెట్‌లో బారులు తీరిన ప్రజలు

**కూరగాయల పెరుగుదలతో ఊరగాయల వైపు మహిళలు...** గత 15 రోజుల నుండి కూరగాయల ధరలు ఆకాశన్నంటుతుండడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. కిలో టమోటా రూ.150 నుండి 200. కిలో పచ్చిమిర్చి రూ.200 దాటడంతో మహిళలు ఊరగాయల వైపు చూస్తున్నారు. ఆదివారం వనపర్తి సంతకు పెద్ద ఎత్తున మామిడి కాయలు రావడంతో కూరగాయల ధరలు పెరగడం వల్ల మామిడి కాయలు కొనుగోలు చేసి ఊరగాయలను (చట్నీ) తయారు చేసేందుకు అధికంగా కొనుగోలు చేస్తున్నారు.వనపర్తి సంతలో సాయంత్రం కూరగాయలను కొనేందుకు కమాన్ చౌరస్తాలో పెద్ద ఎత్తున మహిళలు బారులు తీరారు.



ఊరగాయ కోసం మామిడికాయల విక్రయాలు

## మాట నిలబెట్టుకున్న వడ్డేపల్లి మున్సిపల్ ఛైర్‌పర్సన్ కరుణసూరి



స్మశాన వాటిక స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్న దృశ్యం

**అలంపూర్,జులై 09 ప్రభాతవార్త :** వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్‌లో ముస్లిం మైనార్టీ సోదరుల స్మశాన వాటిక చాలా సంవత్సరాలుగా రిజిస్ట్రేషన్ కాకుండా అలాగే ఉండిపోయింది. ఈ మధ్య కాలంలో ముస్లిం మైనార్టీ సోదరులు మున్సిపల్ ఛైర్‌పర్సన్ కరుణసూరి ఇచ్చిన మాట ప్రకారం స్మశాన వాటిక రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాల్సిందిగా కోరుతూ వచ్చారు. బక్రీద్ పండగ రోజు మున్సిపల్ ఛైర్‌పర్సన్ కరుణసూరి ఒక్క వారంలో ఈ స్మశాన వాటిక అంతా రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని చెప్పడం జరిగింది. గత ఆదివారం స్మశాన వాటికకు సంబంధించి హద్దులు అన్ని చూసి ఇటీవల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిపోయింది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం మగ్రిబ్ నమాజ్ అనంతరం పెద్ద మస్జిద్‌లో మున్సిపల్ ఛైర్‌పర్సన్‌ను పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ సోదరులకు ఎలాంటి సమస్య వచ్చిన నన్ను నేరుగా కలవచ్చునని, ఎలాంటిసమస్య అయినా సందేహపడకుండా తనను సంప్రదించాలని ఆమె అన్నారు. అనంతరం ముస్లిం మైనార్టీ సోదరులు శాంతినగర్‌లో షాదీఖానా ఏర్పాటు ఆవశ్యకత గురించి ఆమెకు తెలపడం జరిగింది. సాధ్యమైనంత త్వరలో ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి వడ్డేపల్లి మున్సిపాలిటీ షాదీఖానా ఏర్పాటుకు కృషి చేస్తామనిహామీ ఇచ్చారు.

## అనారోగ్యానికి గురైన రేషన్ డీలర్‌ను పరామర్శించిన సంపత్‌కుమార్

**అలంపూర్,జులై09 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా శాంతినగర్‌లో రవికృష్ణ అనారోగ్యానికి గురైన సంగతి తెలుసుకుని ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఆదివారం వారి ఇంటికి వెళ్లి వారికి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి వచ్చారు. ఆయనకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.వడ్డేపల్లి మండల అధ్యక్షలు రామకృష్ణారెడ్డి,వడ్డేపల్లి పట్టణ అధ్యక్షుడు చిన్నిబాబు,జిల్లాకిసాన్‌సెల్ నాగరాజు,దేవేంద్ర,యోగిరెడ్డి, జగన్‌గౌడ్, జగన్‌నాయుడు జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగశిరోమణి పాల్గొన్నారు.

